- ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు నక్సల్స్ మృతి
- ఇంజినీరింగ్ విద్యార్థులకు 'యశస్వి' స్కాలర్‌షిప్
- తగ్గిన వందేభారత్ వేగం.. గంటకు 76 కి.మీ.
- రష్యాలో నలుగురు భారత విద్యార్థుల మృతి
- దళిత సర్పంచ్‌ను చెట్టుకు కట్టేసి చిత్రహింసలు

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



నిపుణ Guide to Excellence

గ్రూప్-1కు సంబంధించిన స్టడీ మెటీరియల్ నేటి 'నిపుణ'లో..



శనివారం SATURDAY 8.6.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 03 ‖ వెల (Price) రూ.6.50 | విదియ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


శనివారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-49. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: విదియ పగలు 3-55 వరకు. నక్షత్రం: ఆరుద్ర రాత్రి 7-42 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 8-58 నుంచి ఉదయం 10-36 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 5-41 నుంచి ఉదయం 7-26 వరకు. అమృతకాలం: ఉదయం 9-42 నుంచి ఉదయం 11-18 వరకు.



ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ నేతగా ఎన్నికైన అనంతరం గురువారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన ప్రధాని నరేంద్ర మోదీ

# కాంగ్రెస్ ఇక పతనమే

## ఇంకో పదేండ్లయినా ఆ పార్టీ 100 సీట్లు దాటదు!

- ప్రతి క్షణం రాజ్యాంగ విలువల కోసమే
- ఏకాభిప్రాయంతో ప్రభుత్వాన్ని నడిపిస్తా
- ఎన్డీయే ఎంపీల భేటీలో నరేంద్ర మోదీ
- ఎన్డీయే లోక్‌సభాపక్ష నేతగా మోదీ ఎన్నిక

### కమలం పార్టీలో కలవరం

- సొంతంగా మ్యాజిక్ ఫిగర్‌ను అందుకోని బీజేపీ
- బలంగా ఉందనుకున్న రాష్ట్రాల్లోనే ఎదురుగాలి › 8
- అధికారంలోకి వచ్చినా నేతలు, శ్రేణుల్లో నైరాశ్యం
- పార్టీలో మొదలైన అసంతృప్తి.. గొంతెత్తుతున్న నేతలు

### విశ్వాసాన్ని కోల్పోయిన తెలంగాణ ప్రభుత్వం

ఈ మధ్యనే ఏర్పడ్డ తెలంగాణ, కర్ణాటక ప్రభుత్వాలు కొన్ని రోజుల్లోనే ప్రజల నమ్మకాన్ని కోల్పోయాయి. ఆ రాష్ట్రాల్లో ప్రజలు ఎన్డీయేను అంగీకరించారు. తమిళనాడులో బీజేపీ ఒక్క సీటు గెలవకపోయినా.. ఎన్డీయే ఓట్ల శాతం పెరిగింది. బీజేపీకి మొదటిసారి కేరళ నుంచి ఒక ఎంపీ ఉన్నారు.

- ఎన్డీయే భాగస్వామ్య పక్షాల భేటీలో మోదీ

న్యూఢిల్లీ, జూన్ 7: ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ నేతగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి ఎన్నికయ్యారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన సమావేశంలో ఆయనను తమ నేతగా ఎన్డీయే భాగస్వామ్య పార్టీల ఎంపీలు ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. తమకు ఈ ఒక్క ఎన్నికల్లో వచ్చినన్ని సీట్లు కాంగ్రెస్‌కు గత మూడు ఎన్నికల్లో కలిపినా రాలేదని ఎద్దేవా 8వ పేజీలో

# టీచర్ల బదిలీలు నేటి నుంచే

## పదోన్నతుల ప్రక్రియ కూడా ప్రారంభం

2 మల్టీజోన్లకు వేర్వేరు షెడ్యూల్.. టెట్ లేకున్నా ప్రమోషన్లు

18,495 మందికి ప్రమోషన్లు.. 12,472 మంది బదిలీ

23 రోజుల్లో మొత్తం ప్రక్రియ పూర్తి.. రంగారెడ్డి జిల్లాలో బ్రేక్



**బదిలీలు, పదోన్నతి పొందేవారి వివరాలు**

| గ్రేడ్ | బదిలీ | పదోన్నతి |
|---|---|---|
| గ్రేడ్-2 హెచ్ఎం (గెజిటెడ్) | 1,788 | 763 |
| స్కూల్ అసిస్టెంట్ | 10,684 | 5,123 |
| పీఎస్ హెచ్ఎం | - | 2,130 |
| భాషాపండితులు, పీఈటీలు | - | 10,479 |
| మొత్తం | 12,472 | 18,495 |

హైదరాబాద్, జూన్ 7 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో నిలిచిపోయిన టీచర్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను విద్యాశాఖ శనివారం నుంచి ప్రారంభించనున్నది. ఈ ప్రక్రియను మల్టీజోన్-1లో శనివారం నుంచి ఈ నెల 22 వరకు, మల్టీజోన్-2లో శనివారం నుంచి ఈ నెల 30 వరకు చేపడతారు. ఈ మేరకు వేర్వేరు షెడ్యూళ్లను విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం శుక్రవారం విడుదల చేశారు. కోర్టు కేసుల కారణంగా గతంలో ఎక్కడ ఈ ప్రక్రియ ఆగిపోయిందో అక్కడినుంచి పునఃప్రారంభిస్తారు. ఉపాధ్యాయులకు టెట్‌తో సంబంధం లేకుండానే పదోన్నతులు కల్పిస్తారు. మూడేండ్లలోగా పదవీ విరమణ పొందనున్నవారిని తప్పనిసరి బదిలీ నుంచి మినహాయించారు. ఈ సారి 12,472 మంది టీచర్లు బదిలీ కానుండగా, మరో 18,495 మందికి పదోన్నతులు లభించే అవకాశం ఉన్నది. కోర్టు కేసు కారణంగా రంగారెడ్డి జిల్లాలో బదిలీలు, పదోన్నతులకు బ్రేక్‌పడింది. రంగారెడ్డి జిల్లా మినహా రాష్ట్రమంతటా బదిలీలు, పదోన్నతులు కల్పించేందుకు సర్కారు అనుమతిచ్చింది. మొత్తంగా 23 రోజుల్లో ప్రక్రియ పూర్తికానున్నది.

- మల్టీజోన్-2లో హెచ్ఎం పదోన్నతి, మల్టీజోన్-1లో స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించడంతో ప్రక్రియ ప్రారంభంకానున్నది.
- మల్టీజోన్-1లో జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లోనూ, మల్టీజోన్-2లో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లోనూ పదోన్నతులు కల్పిస్తారు. ఇలా 1,250 మందికి పదోన్నతులు లభిస్తాయి.
- 8,630 మంది గ్రేడ్-2 భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్ (లాంగ్వేజెస్)గా పదోన్నతి కల్పిస్తారు. మరో 1,849 మంది ఫిజికల్ › 2వ పేజీలో



# చక్కెర వ్యాధికి చుక్కల మందు

## ఓరల్ ఇన్సులిన్ డ్రాప్స్ అభివృద్ధి

రోగులకు ఇంజెక్షన్ల నుంచి విముక్తి

లండన్, జూన్ 7: మధుమేహానికి గురైతే ఇన్సులిన్ ఇంజక్షన్లు గుచ్చుకుంటూనే ఉండాలి. ఆ బాధ చెప్పుకోలేనిది. ఇంజెక్షన్ల సమస్యకు చెక్ పెట్టేందుకు శాస్త్రవేత్తలు చుక్కల మందును అభివృద్ధి చేశారు. ఈ చుక్కలను నాలుక కింద వేసుకొంటే సరి.. ఇంజెక్షన్లు అవసరమే లేదు. యూనివర్సిటీ ఆఫ్ బ్రిటిష్ కొలంబియా శాస్త్రవేత్తలు.. 'ఓరల్ ఇన్సులిన్' డ్రాప్స్‌ను తయారుచేశారు. ఈ చుక్కలను నాలుక కింద వేసుకొంటే చాలు.. అవి రక్తంలో కలిసి గ్లూకోజ్ స్థాయిని నియంత్రణలో ఉంచుతాయి. వాస్తవానికి ఇన్సులిన్ అణువులు పెద్దగా ఉండటం వల్ల రక్తంలో ప్రవహించలేవు. అందుకే శాస్త్రవేత్తలు చేప ఉప ఉత్పత్తుల నుంచి తయారుచేసిన సెల్ పెనెట్రేటింగ్ పెప్టయిడ్ (సీపీపీ)తో ఇన్సులిన్‌ను అనుసంధానించారు. దాంతో ఇన్సులిన్ అతి సూక్ష్మంగా మారి కణాల్లో సులువుగా ప్రవహించగలిగిందని పరిశోధకులు తెలిపారు. ఎలుకలపై › 6వ పేజీలో

## గ్యాస్ స్టవ్ పక్కన వంటనూనె పెడితే క్యాన్సర్ ముప్పు › 8

# ఇంజినీరింగ్ ఫీజుల పెంపు?

## యాజమాన్యాలతో టీఏఎఫ్ఆర్సీ సమావేశం

నెల రోజుల్లో నోటిఫికేషన్ వచ్చే అవకాశం!

హైదరాబాద్, జూన్ 7 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఇంజినీరింగ్ కాలేజీల ట్యూషన్ ఫీజుల సవరణకు రంగం సిద్ధమవుతున్నది. 2025-28 బ్లాక్ పీరియడ్‌కు సంబంధించిన ఫీజుల సవరణ అంశంపై తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) శుక్రవారం పలు ఇంజినీరింగ్ కాలేజీల యాజమాన్యాలతో సన్నాహక సమావేశం నిర్వహించింది. నెల రోజుల్లోపు ఫీజుల సవరణకు నోటిఫికేషన్‌ను జారీచేసే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఇంజినీరింగ్ ఫీజులను ప్రతి మూడేండ్లకు ఒకసారి సవరిస్తున్నారు. గతంలో 2022లో ఫీజులను సవరించారు. 2022-25 బ్లాక్ పీరియడ్ ట్యూషన్ ఫీజుల గడువు ఈ విద్యా సంవత్సరంతో ముగియనున్నది. దీంతో వచ్చే విద్యా సంవత్సరం నుంచి 2025-28 బ్లాక్ పీరియడ్ ప్రారంభం కానున్నది. ఈ నేపథ్యంలో టీఏఎఫ్ఆర్సీ ఫీజుల సవరణకు సన్నాహక సమావేశం నిర్వహించింది. ఇటీవలి › 5వ పేజీలో



# రామోజీరావుకు అస్వస్థత

- హుటాహుటిన దవాఖానకు తరలింపు
- వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్న వైద్యులు
- నిలకడగానే ఆరోగ్యం : దవాఖాన వర్గాలు › 2

# నీట్‌గా అక్రమాలు!

## అసాధారణ రీతిలో 67 మందికి టాప్ ర్యాంకు

- ఒకే సెంటర్‌లో పరీక్ష రాసిన వారిలో ఆరుగురు టాపర్లు
- ఫలితాల్లో అవకతవకలు జరిగినట్టు ఆరోపణల వెల్లువ
- కొందరికి 718, 719 మార్కులు రావడంపై అనుమానం
- దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన
- ఫిజిక్స్ ప్రశ్నకు మార్కులు కలపడమే కారణం: ఎన్‌టీఏ
- ఒక్క మార్పుతో 44 మందికి టాప్ ర్యాంక్ అని వివరణ
- అక్రమాలు జరిగాయంటూ కలకత్తా హైకోర్టులో పిటిషన్
- సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలి: విపక్షం
- సీబీఐతో దర్యాప్తు.. మళ్లీ పరీక్షకు బీఆర్ఎస్వీ డిమాండ్

న్యూఢిల్లీ, జూన్ 7: దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన నీట్ యూజీ పరీక్ష ఫలితాలపై పెద్ద ఎత్తున అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఫలితాల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 2019 నుంచి ఎన్నడూ లేనివిధంగా ఈసారి ఏకంగా 67 మందికి 720కి 720 మార్కులు రావడం, టాపర్లుగా నిలవడంతో ఈ ఆరోపణలకు బలం చేకూరింది. ఇప్పటి వరకు నీట్ యూజీలో ఒక్కసారి కూడా ముగ్గురికి మించి టాపర్లు లేరు. 2019, 2020లో ఒక్కొక్కరు చొప్పున టాపర్లుగా




నిలిచారు. 2021లో ముగ్గురు, 2022లో ఒక్కరు, 2023లో ఇద్దరు టాప్ స్కోరు సాధించారు. కానీ, ఈసారి అసాధారణ రీతిలో 67 మంది టాపర్లుగా నిలవడం, వీరిలో హర్యానాలో ఒకే సెంటర్‌లో పరీక్ష రాసిన ఆరుగురు › 6వ పేజీలో

## మరో 3 రోజులు వర్షాలు

- పిడుగుపాటుకు 9 మంది మృతి
- 4 రోజుల్లో రాష్ట్రమంతటా నైరుతి

› 2

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న

- మ్యాజిక్ ఫిగర్‌రాకపోయినా విజేతగా ప్రకటన
- చివరి వరకు గట్టి పోటీ ఇచ్చిన రాకేశ్‌రెడ్డి

› 3

# మద్యం కొరత మతలబు?

- ఉద్దేశపూర్వకంగానే బకాయిలు చెల్లించలేదా?
- ఎక్సైజ్‌శాఖ వేసవి ప్రణాళికలకు ఆటంకాలు
- స్టాక్ కోసం ఇండెంట్లు పెట్టనివ్వని వైనం
- నెలకు ఆదాయం 3 వేల కోట్ల రూపాయలు
- పెండింగ్ బకాయిలు 1500 కోట్లే!
- కృత్రిమ కొరత సృష్టించారంటున్న వ్యాపారులు

హైదరాబాద్, జూన్ 7 (నమస్తే తెలంగాణ): మద్యం కొరతపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృత చర్చ జరుగుతున్నది. గత పదేండ్లలో ఎన్నడూలేనివిధంగా ఇప్పుడు ఒకేసారి పలు కొత్త కంపెనీలకు అనుమతులు ఇవ్వడం వివాదాస్పదమవుతున్నది. వ్యూహాత్మకంగా రాష్ట్రంలో కొన్ని రకాల మద్యం బ్రాండ్లకు కొరత సృష్టించి.. ఆ సాకుతో కొత్త కంపెనీలకు గేట్లు ఎత్తారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పక్క రాష్ట్రం ఏపీ సహా పలు రాష్ట్రాల్లో మద్యం విధానంపై › 2వ పేజీలో



జయశంకర్ భూపాలపల్లిలోని మేడిగడ్డ బరాజ్‌ను పరిశీలిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు

## మరో 7 లక్షల ఎకరాలకు నీళ్లు

- తుమ్మిడిహట్టి కట్టి తీరుతం.. ఎల్లంపల్లికి నీటిని మళ్లిస్తం
- బరాజ్‌లు రిపేర్ చేసినా నీరు వదిలేయాల్సిందే
- ఈ విషయం ఎన్‌డీఎస్‌ఏనే చెప్పింది: మంత్రి ఉత్తమ్
- అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల బరాజ్‌ల పరిశీలన › 5

## సాగునీటి సలహాదారుగా ఏపీ మాజీ సీఎస్ ఆదిత్యనాథ్‌దాస్





- రిటైర్డ్ అధికారులకు మళ్లీ కొలువులు!
- నార్కోటిక్స్‌కు రిటైర్డ్ ఐపీఎస్ సందీప్ శాండిల్య
- త్వరలోనే మరి కొంతమంది ప్రభుత్వంలోకి!
- నాడు వద్దన్న రేవంతే నేడు నియామకాలు
- గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు

› 3


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 61 | 147 | 245 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 169 | 279 |

Conditions Apply.

Issued in the interest of consumers



